
www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 8 జనవరి 2024





టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు మేలు : శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : టిడిపి ప్రభుత్వంలోనే ప్రజలకు మేలు జరుగుతుందని ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్ పోలీస్ కాలనీలో ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి ఆదివారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. కార్యకర్తలను, ప్రజలను నమ్ముకుని సరైన నిర్ణయం తీసుకున్నానని నాకు ఈనాడు అనిపిస్తుంది శ్రీధర్ రెడ్డి అన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి

'ఎస్మా' ప్రయోగం సిగ్గుచేటు

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె - జిఒ నెంబర్ -2 ప్రతులు దగ్ధం



నెల్లూరు నగరంలో..

ప్రజాశక్తి -నెల్లూరు : అంగన్‌వాడీలపై ఎస్మా అస్త్రం ప్రయోగిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెంబర్ 2 ప్రతులను ఆదివారం నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్‌లో అంగన్వాడీలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బి మాట్లాడుతూ అంగన్ వాడీలు 27 రోజుల నుంచి రోడ్డెక్కి నిరస తెలుపుతుంటే ప్రభుత్వం దున్నపోతుపై వర్షం పడిన చందంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. వారి సమస్యలను పరిష్కరించ చకపోగా అనేక రూపాల్లో వారిని భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. ప్రభుత్వ అధినేతలు, అధికారులు రోజుకో పొంతన లేని ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 26 రోజుల తర్వాత అంగన్‌వాడీల సేవలు అత్యవసర సేవలని ఈ ప్రభుత్వం గుర్తించడం ద్వారా తన ఓటమిని తనే ఒప్పుకుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యల పరిష్కరించకపోతే ఈ ప్రభుత్వానికి తగిన గుణ పాఠం చెబు తామని ఆమె హెచ్చరించారు. సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు అంగన్‌వాడీ నాయకులు కామాక్షమ్మ, రజిని మలెమ్మ, రమాదేవి ఉషా పాల్గొన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో వేదాయ పాలెంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం ఎదుట జిఒ నెంబర్ - 2 ఎస్మా ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రూరల్ కార్యదర్శి సంపూర్ణ మాట్లాడారు. పాదయాత్ర చేసే సమయంలో, అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలంగాణా రాష్ట్రం కంటే రూ. 1000 అదనంగా అందజేస్తామని చేసిన హామీని అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా సిఎం ఇచ్చిన హామీ లను అమలు చేయాలన్నారు. అంగన్‌వాడీల పోరాటంలో సిఐటియు అనుబంధ సంఘాలైన అన్ని రంగాల కార్మికులు ఉద్యమిస్తారని తెలిపారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, సిఐటియు నాయకులు బత్తల కృష్ణయ్య, దేవతాటి సంపత్ కుమార్, ఎస్కే కాలేషా, అంగన్‌వాడీ రూరల్ అధ్యక్షులు కుమారి పాల్గొన్నారు.

ఉలవపాడు: గత 27 రోజులుగా అంగన్‌వాడీలు శాంతియుతంగా రాజ్యాంగ బద్ధంగా సమ్మె చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెంబర్ 2ను విడుదల చేసి ఎస్మా ప్రయోగించడం దారుణమని ఉలవపాడు యూనియన్ మండల అధ్యక్షులు వాకా లతా రెడ్డి పేర్కొన్నారు. 27వ రోజు ఉలవపాడు ఐసిడిఎస్ ఆఫీసు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె శిబిరం ఆదివారం కొనసాగింది. తహశీల్దార్ ఆఫీస్ వద్ద జీవో నెంబర్-2 ప్రతులను దగ్గం చేసి నిరసన తెలిపారు. లతా రెడ్డి మాట్లాడారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఉలవపాడు సెక్టార్ లీడర్లు సిహెచ్ పద్మ, సిహెచ్ పద్మజ, అంగన్వాడి నాయకులు జె వసంత, శ్రీదేవి, ఎస్ కె సుల్తాన్ బీ, కుమారి, హేమ,వి.వరలక్ష్మి, శైలజ, మనీషా పాల్గొన్నారు.

పొదలకూరు: అంగన్‌వాడీల సమ్మె కొనసాగుతోంది. వెంక టాచలం ప్రాజెక్టు కార్యాలయం వద్ద జరుగుతున్న ఆందోళనలో సిఐటియు జిల్లా నాయకులు ఎం. మోహన్ రావు,గోగుల శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శించడం సరికాదన్నారు. తక్షణమే వారి సమస్యలు పరిష్కారించి జీవో ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో అంగన్‌వాడీ కార్యకర్తలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఓ.వి.కృష్ణయ్య, ఆంధ్ర వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు బిక్కి రవి, ఎస్.ఎఫ్.ఐ జిల్లా సంయుక్త కార్యదర్శి పి.కిరణ్ కిషోర్ పాల్గొన్నారు.

కందుకూరు : అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగిస్తున్న ఎస్మా చట్టం దుర్మార్గమైయిందని సిఐటియు రాష్ట్ర నాయకులు వై సిద్దయ్య విమర్శించారు. కందుకూరులో సమ్మె శిబిరం నుండి కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద వరకు అంగన్‌వాడీలు ఆదివారం నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం ప్రభుత్వం విడుదల చేసిన ఎస్మా జిఒ ప్రతులను అంగన్వాడి ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు రామతున్నిసా, రాజేశ్వరి, సరస్వతి, రాధా దగ్ధం చేశారు. సిఐటియు రాష్ట్ర నాయకులు వై సిద్దయ్య అంగన్‌వాడీలనుద్దేశించి మాట్లాడారు. మహిళా సంఘం నాయకులు ఎస్కే మల్లికా ,ఎం పద్మ ,అస్మా, సిఐటియు ఎస్ఎ గౌస్, టి వెంకటరావు, ఎస్ పవన్ కుమార్, అంగన్వాడీలు పాల్గొన్నారు.



నెల్లూరు రూరల్లో..



కందుకూరులో..



వెంకటాచలం సెక్టార్ ఆఫీస్ వద్ద..



షోకాజ్ నోటీసులు దగ్ధం

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ ఉద్యోగులు ప్రభుత్వ అధికారులు తమకు అందజేసిన షోకాజ్ నోటీసులను ప్రతులను దగ్ధం చేశారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు , అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 19వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈనెల 5న విజయవాడలో ఎస్‌పిడి కార్యాలయం ముట్టడి విజయవంతం చేశామన్నారు. అందులో చర్చలు ఫలితంగా ఎవరికి షోకాజ్ నోటీసులు, మెమోలు అందజేయమంటూ ఎస్‌పిడి నమ్మబలికి మరుసటి రోజే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు అందజే యడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ విధంగా వ్యవహరించడాన్ని సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ ఖండిస్తున్నారన్నారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేస్తామని అందుకు కమిటీ ఏర్పాటు చేస్తామని, విద్యాశాఖ మంత్రితో చర్చలు ఏర్పాటు చేస్తామని చెప్పిన ఎస్‌పిడి ఇంతవరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదన్నారు. ఉద్యోగులందరూ చట్ట బద్ధంగానే సమ్మె నోటీసు ముందుగానే అధికారులకు తెలియ జేసి సమ్మెలో పాల్గొన్న తమను అధికారులు ఈ విధంగా భయభ్రాంతులకు గురి చేసే విధంగా నోటీసులు అందజేయడం సరికాదన్నారు. ఇటువంటి నోటీసులకు భయపడేది లేదని చట్ట ప్రకారం ముందుకు వెళ్తామని తెలిపారు.

నిరుద్యోగులకు అన్యాయం

ప్రజాశక్తి-కందుకూరు : అధికారంలోకి వచ్చిన వెంటనే 2.30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కిన జగన్ మోహన్ రెడ్డి వారిని మోసగించారని, కనీసం ఒక డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ విమర్శించారు. గత టిడిపి పాలనలో రెండు సార్లు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 18 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. శుక్రవారం యువజన దినోత్సవం రోజు స్వామి వివేకానంద, అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు ఇచ్చి వినూత్న రీతిలో నిరసన కార్యక్రమములు చేపడుతున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

- ఆరుగురు ప్రయాణికులకు తీవ్రగాయాలు
- ముందు వెళ్తున్న లారీని ఆర్‌టిసి బస్సు ఢీకొనడంతో ఘటన



మృతిచెందిన బస్సు డ్రైవర్ వినోద్



మృతిచెందిన సీతమ్మ

ప్రజాశక్తి -గుడ్లూరు : ముందు వెళుతున్న ధాన్యం లోడు లారీని తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆర్‌టిసి బస్సు వెనక నుంచి బలంగా ఢీకొనడంతో బస్సు డ్రైవర్ తో సహా ఒక ప్రయాణికురాలు దుర్మరణం చెందగా, బస్సులో ప్రయాణిస్తున్న మరో ఆరుగురి ప్రయాణికులకు తీవ్ర గాయాలైన సంఘటన గుడ్లూరు మండలం మోచర్ల దగ్గర జాతీయ రహదారిపై ఆదివారం వేకువ జామున జరిగింది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం నుజు నుజ్జు కావడంతో బస్సు డ్రైవరు వినోదు(35) అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. వారిని మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీతమ్మ (56) పరిస్థితి విషమించి మృతిచెందింది. గాయపడిన ఆరుగురు ప్రయాణికుల్లో ఒకరు కోమలో ఉన్నట్లు గుడ్లూరు పోలీసులు తెలిపారు. ప్రమాద స్థలానికి చేరుకున్న గుడ్లూరు ఎస్‌ఐ ప్రసాద్ రెడ్డి, స్థానిక పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరిపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం మిర్యాలగూడ నుంచి తిరుపతికి వెళుతున్న ఆర్‌టిసి బస్సు గుడ్లూరు మండలం, మోచర్ల దగ్గరకి రాగానే తెనాలి నుంచి ధాన్యం లోడుతో నెల్లూరు వెళు తున్న లారీని వెనుక వైపు నుంచి బలంగా ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. డ్రైవరు నిద్రమత్తు కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. బస్సులో ముందు వైపు కూర్చున్న ప్రయాణికులకు గాయాలు తగలగా వెనకవైపు ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలు తగిలి నట్లు పోలీసులు తెలిపారు

కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : ఈనెల 13వ తేదీన డాక్టర్ బద్దిపూడి జయరావు రచించిన వర్ణయుగం, ధమనకాండ పుస్తకాల ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని కందుకూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో ఆదివారం కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా బెజవాడ విల్సన్ (రామన్ మెగసేసే అవార్డు గ్రహీత), సుప్రసిద్ధ సినీ దర్శకులు ఇ ప్రేమ్ రాజ్ పాల్గొంటారు. 13 శనివారం సాయంత్రం 4 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) కందుకూరులో జరుగుతుందన్నారు. కనుక కవులు, కళాకారులు, మేధావులు, ప్రజలు అత్యధికంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. బిటిఎ రాష్ట్ర అధ్యక్షులు కె.మోహన్ రావు,ఎఐయఫ్ డివిజన్ అధ్యక్షులు జడ రాములు, యంఅర్‌పియస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరశింగరావు,యల్ బ్రహ్మయ్య (అడ్వకేట్), జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నంగి రమేష్ ఉన్నారు.



అంగన్‌వాడీల రిలే దీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు : అంగన్‌వాడీల సమ్మె 27వ రోజు సందర్భంగా కలెక్టర్ ఆఫీస్ వద్ద ఆదివారం రెండో రోజు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వార్యంలో రెండవ రోజు 24 గంటల రిలే దీక్షలు చేపట్టారు. ముందుగా మొదటి రోజు రిలే దీక్షలకు కూర్చున్న అంగన్వాడీలు జిల్లా అధ్యక్షురాలు వై సుజాతమ్మ కార్యదర్శి రెహనా బేగం ఉలవపాడు సిహెచ్‌ఇందిరావతి, వాకా లతారెడ్డి, ఎస్ కే పద్మజ, కే శైలజ, బీ వరలక్ష్మి, కె రాజేశ్వరి, ఆర్ సరస్వతి, కే రాధా, కందుకూరు నుండి ఎస్ కె రహంతున్నిసా,ఆర్ శ్యామ లమ్మ, వై కోటేశ్వరమ్మలకు ఆత్మకూరు ప్రాజక్టు పరిధిలోని అంగన్‌వాడీలు రమణమ్మ జి.పరిమళ, మాదవి, దువ్వూరు నుంచి వచ్చి లక్ష్మమ్మలచేత నిమ్మరసం అందజేసి మొదటి రోజు దీక్షలు విరమిం పచేశారు. రెండవ రోజు 24 గంటల రిలే దీక్షలకు ఆత్మకూరు ప్రాంతానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జి. పరిమళ, హమీదా, పద్మా, రాధా, భాగ్యలక్ష్మి, ఎస్‌కె షాహీనా, యు.సునీతా, సుప్రజా, గుల్జార్‌బేగం, హజరత్తభీలు పాల్గొనగా వారికి శ్రామిక మహిళా సంఘం నాయకురాలు అన్నపూర్ణమ్మ, ఆశా జిల్లా అధ్యక్షులురాలు విజయలక్ష్మి, మధుసూధనమ్మ, ఐద్వా అధ్యక్షురాలు శివకుమారి, రవణమ్మ,అధ్యక్ష కార్యదర్శు రెహెనాబేగం సుజాతమ్మలు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు పాల్గొని ప్రసంగించారు. లాయర్ అసోసియేషన్ సభ్యులు బాలసుబ్రహ్మణ్యం, విజయమొహన్‌రెడ్డి, అంకయ్య, రమేష్ సంఘీభావం తెలియజేశారు. అనంతరం ఎస్మా చట్టంపై అవగాహన కల్పించారు. ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు హాజరై అంగన్‌వాడీల న్యాయపోరాటానికి మద్దతు తెలియజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.అజయ్‌కుమార్, టి.వి.వి ప్రసాద్, జి.నాగేశ్వంరావు, అల్లాడి గోపాల్, జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



'పొనుగోటి' జయంతి

ప్రజాశక్తి-కందుకూరు : పొనుగోటి బాలాజీ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోనుగోటి బాలాజీ 35వ జయంతి ఉత్సవాల సందర్భంగా కోవూరు రోడ్డు లోని మానసిక వికలాంగుల పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పొనుగోటి ప్రభాకర్ రావు వెంకటేశ్వర్లు రిటైర్డ్ వార్డెన్ బి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ పోస్ట్మాస్టర్ గేరా చిరంజీవి,సిపిఐ నాయకుడు బూసి సురేష్, సిపిఎం నాయకుడు ఎస్ఎ గౌస్ బాషా, ప్రజాశక్తి విలేకరి నాదేళ్ళ కోటేశ్వరరావు , ఎండ్లూరి కాంతారావు, శ్రీనివాస రావు,చనమాల కోటేశ్వరరావు, నరసింహం పాల్గొన్నారు.



కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి -నెల్లూరు : మునిసిపల్ కార్మికుల నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 13వ రోజులో భాగంగా నగర నియోజకవర్గ పరిధిలోని కపాడిపాలెం ప్రాంతంలోని రోమన్ క్యాథలిక్ మిషన్ చర్చి వద్ద నుంచి పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం వరకూ నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మంచి మనసు ప్రసాదించాలని, ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులర్ చేయాలని చర్చి ఎదుట మోకాళ్లపై నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా నాయకులు అల్లాడి గోపాల్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రూరల్ కార్యదర్శి దేశమూర్తి, నగరపాలక సంస్థ మంచినీటి సరఫరా విభాగం కార్యదర్శి కష్ణ ప్రసంగించారు. వారు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల మొండి వైఖరి అవలంభించడం దారుణ మన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సందర్భంగా ఫర్మినెంట్ చేస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు పి సూర్యనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అశోక్, సునీల్,లోకేష్ సుబ్బు,ముని మోహన్ బాబు,బాలు కష్ణ,శ్రీనివాసులు, కామాక్షమ్మ భాగ్యమ్మ, కొండమ్మ, వజ్రమ్మ సలోమి ఉన్నారు.



మున్సిపల్ కార్మికుల నిరసన ర్యాలీ

అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కం స్మృతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని దళిత బహుజన ,అంబేద్కర్ బుద్ధిష్ట్ సాహిత్య సాంస్కృతిక సంస్థలు పిలుపుని చ్చాయి. ఆదివారం కందుకూరు బుద్ధ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం వద్ద జరిగిన సమా వేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక న్యాయ స్థాపనకు అంబేద్కర్ ఆలోచనతో, ఆశయాలతో ముందుకు పోతుందని ఈసందర్భంగా అంబేద్కర్ స్ఫూర్తిని నలువైపులా చాటేందుకు జరుగుతున్న కార్యక్రమాల్లో అంబేద్కరిస్ట్ లు, బుద్ధిష్ట్ లు, దళిత బహుజన మేధావులు ప్రజలు ప్రజా స్వామిక వాదులు సాహిత్య సాంస్కృతిక కళాకారులు రచయితలు కవులు అందరూ పాల్గొన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 8వ తేది అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పిస్తూ రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయడం ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టన్నున్నారు. 12 వరకూ వివిధ కార్యక్రమాలు జరుగుతాయ న్నారు. జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిషోర్, న్యాయవాదులు పోకూరి కోటయ్య, పండిత్ సంపత్ కుమార్,ధమ్మ చక్ర ఫౌండేషన్ అధ్యక్షుడు ఉపాసకులు గాండ్లహరిప్రసాద్ ఎ.ఎ.డి మాజీ అధ్యక్షుడు గేరాచిరంజీవి, ఉపాధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు,శ్రీ నగర్ కాలనీ అంబేద్కర్ విగ్రహ కమిటీ నాయకులు గంటేనపల్లి సూర్య నారాయణ, ఎసీ ఎస్టీ రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు పంది నరశింహం ఉన్నారు.



బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి - లింగసముద్రం : రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్తున్న జగన్మోహన్‌రెడ్డి మనకు వద్దని, ముందు చూపుతో అభివృద్ధి చేయగల సత్తా ఉన్న చంద్రబాబునాయుడుని మళ్లీ ముఖ్యమంత్రిగా తెచ్చుకుందామని కందుకూరు టిడిపి ఇన్‌చార్జీ అన్నారు. ఆదివారం బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని లింగసముద్రం పంచాయితీలోని జంపాల వారిపాలెం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి మినీ మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అవినీతిలో కురుకపోయిన వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపి అక్కడ జగన్‌రెడ్డి, ఇక్కడ మహీధర్‌రెడ్డి ఈప్రాంత ప్రజానీకానికి తీరని ద్రోహం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, జనసేన మండల అధ్యక్షులు అంగులూరి నరసింహారావు,ప్రధానకార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి,విశ్వనాథపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు,లింగసముద్రం గ్రామ టిడిపి అధ్యక్షులు గాలంకి ప్రసాద్,టిడిపి నాయకులు జంపాల శివ,తోపూరి నరసింహం,నీలం బ్రహ్మారెడ్డి,అడపా రంగయ్య,కిలారి రమణయ్య,జంపాల క్రిష్ణయ్య,అర్ధాకుల బాబు,అర్ధాకుల చినసత్యం,బచ్చు మాల్యాద్రి,చిరుతోటి బాలకోటయ్య,గొల్లపల్లి వెంకటేశ్వర్లు ఉన్నారు.



విద్యార్థినికి అభినందనలు

కందుకూరు : నందమూరి తారక రామారావు కళాక్షేత్రం అనంతపురంలో జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నిర్వహించిన 13వ స్నాతకోత్సవంలో కందుకూరుకు చెందిన యర్రా ముసలయ్య కుమార్తె మృదుల పతిభ కనపరిచి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో వెంకటేశ్వర కాలేజీస్ ఆఫ్ ఇంజనీరింగ్ (తిరుపతి). (జె ఎన్ టి యు) అనంతపురం స్థాయిలో మొదటి ర్యాంక్ సాధిం చడంతో ఆమెకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ , విశ్వవిద్యాలయ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదగా గోల్డ్ మెడల్ ,ప్రశంసాపత్రం ,పట్టా అందుకుంది. సామాన్య కుటుంబంలో జన్మించి అపార ప్రతిభ కనబరిచి కందుకూరు ప్రజలకు కొంత ఆదర్శప్రాయంగా నిలబడిన మృదును అభినందించారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

తోటపల్లిగూడూరు : మండలంలోని నరుకూరులోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం హెల్పింగ్ హాండ్స్ కార్యక్రమం కింద పేదలకు దుప్పట్లు పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్, డాక్టర్ టి. నోవహు మాట్లాడారు.కీస్తు ప్రవ చనాలు క్రైస్తవుల కు మాత్రమే కాకుండా ప్రతి ఒ క్కరికి స్ఫూర్తి అని పాస్టర్ నోవ హు పేర్కొన్నారు. చర్చి చైర్మన్ సాదేపల్లి బోయదాస్ మాట్లాడారు.200 మంది పేదలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణి చేశారు.

కందుకూరులో దుర్గంధం..!



ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం చెత్త ,మురుగుతో నిండి కంపు కొడుతుంది. పట్టణ విధుల్లో ఎక్కడ చూసిన చెత్త కనిపిస్తుంది. మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల మూడో తేదీ నుండి కందుకూరులో సమ్మె చేస్తున్నారు. దీంతో వీధుల్లో చెత్త పేరుకుపోయింది. మురుగు కాలవల్లో నీరు ప్రవహించకపోవడంతో ముక్కులు పగిలిపోయే కంపు కొడుతున్నాయి. పర్మినెంట్ కార్మికుల చేత చెత్త తొలగించడానికి మున్సిపల్ అధికారులు తీవ్రంగా ప్రయత్నించిన సాధ్యం కావడం లేదు. కందుకూరు మున్సిపాలిటీలో పర్మినెంట్ కార్మికులు పదిమంది లేరు. కాంట్రాక్టు కార్మికులు 120 మందికి పైగా ఉన్నారు. పర్మినెంట్ కార్మికుల చేత పట్టణ ప్రధాన వీధుల్లోని చెత్తను మాత్రమే అరాకొరగా తీయించగలుగుతున్నారు. పేటలోని వీధుల్లో ఉన్న చెత్త గత నాలుగు రోజులుగా అక్కడే ఉంది. పరిస్థితి మరింత దారుణంగా ఉందని భావించిన మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ అందరూ కార్మికులు సమ్మె చేయండి.. పదిమంది డ్యూటీ కి వచ్చే విధంగా సహకరించమని రొరినా ససేమిరా అన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి- కందుకూరు : ఎపి సిఎం ఎఫ్ నెల్లూరు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మాలకొండయ్య ఆధ్వర్యంలో రైతులకు, రైతు మహిళలకు ప్రకతి వ్యవసాయంపై వర్కుషాప్ శిక్షణా కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో మాల కొండయ్య మాట్లాడుతూ ప్రకతి వ్యవసాయాన్ని మరింత మందితో అవాలంభించడానికి అవసరమైన ఉత్పదాకాలను తయారుచేసి ఒక ఔట్లెట్స్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మాస్టర్ ట్రైనర్ సునీత, సి ఆర్ పిలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పెన్షన్‌పై

మంత్రి మండలిలో చర్చిస్తాం..

ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిబిజెఎ జిల్లా మహాసభలో మంత్రి 'కాకాణి'

ప్రజాశక్తి-నెల్లూరు : జర్నలిస్టుల పింఛన్ అంశంపై మంత్రి మండలిలో ప్రస్థావిస్తానని, ఆ తర్వాత నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నగరంలోని నూతన జడ్‌పి భవన్‌లో నిర్వహించిన ఎపిడబ్ల్యూజెఎఫ్,ఎపిబిజెఎ జిల్లా మహాసభ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం ఆరుణమ్మ, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల విషయంలో ఏ రాజకీయ నాయకుడికి పక్షపాతం, ఆవేశం, క్రోదమో ఉండాల్సిన అవసరం లేదన్నది తన అభిప్రా యమన్నారు. ఒక యాజమాన్యం కింద పనిచేసే సమయంలో జర్నలిస్టు కావచ్చు.. మరొకరు కావచ్చు ఆ యాజ మాన్యం సూచనల మేరకు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. తాను వైసిపి సిద్ధాంతాలకు లోబడి పనిచేయాలని, ఆ సిద్ధాంతాలను విభేదిస్తే బయటకు రావాల్సిం దేనన్నారు. ఏది ఏమైనప్పటికీ తాను మీడియాకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తానన్నారు. నెగటివ్ వార్తా కథనాలు ప్రచురితం అయినా, పాజిటివ్ వార్తలు ప్రచురితమైనా అ పరిణితి చెందిన రాజకీయ నాయకులేవ్వరూ, ఎప్పుడూ మీడియాకు సంబంధించిన జర్నలిస్టులను టార్గెట్ చేయడంమంటే దౌర్భాగ్యమైన విషయమన్నారు. సోషల్ మీడియా ప్రచారానికి మాత్రమే పనికివస్తుందన్నారు. ఆ ప్రచారం కాస్తా కొన్ని సందర్భాలల్లో దుష్ప్రచారానికి అవకాశం కల్పిస్తుందన్నారు. అన్ని ఆటుపోట్లను తట్టుకుంటునే ఈ సమాజంలో ఏదోఒకవిధంగా మనుగడ సాగించేవాడు జర్నలిస్టు అన్నారు. జర్నలిస్టుల సంఖ్య గణణీయంగా పెరిగిందని, అటువంటి పరిస్థితుల్లో వారి సమస్యలు సైతం పెరిగాయన్నారు. ఆ సమస్యలు పరిష్కరిం చుకొనేందుకు యునియన్ల అవసరం ఎంతైనా ఉందన్నారు. యూనియన్ల తోపాటు జర్నలిస్టులను అర్థం చేసుకొనే తన లాంటి ప్రజాప్రతినిధులు అండగా నిలుస్తారన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై ఇప్పటికే కలెక్టర్‌తో మాట్లాడి ఉన్నామని, అందరికీ అనువుగా ఉండే విధంగా స్థల సేకరణ చేయాలని జిల్లా అధికారులకు సూచించామన్నారు. మార్కెట్ వాల్యు తక్కువగా ఉండే విధంగా చూసి స్థలాలు కేటాయింపు జరుగుతుందన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జర్నలిస్టులకు సంబంధించి పెన్షన్ అందజేసే అంశాన్ని క్యాబినెట్‌లో ప్రస్తావిస్తామన్నారు. ఎంత మేరకు న్యాయమం చేయలగలో అంత ఏమేరకు చేస్తామన్నారు. జర్నలిస్టులతో ఫ్రెండ్లీ అట్మాస్ఫియర్‌ను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ, చిరంజీవిలు పాల్గొని ప్రసంగించారు. చివరిగా నూతన కమిటీని ప్రింట్‌మీడియాకు సంబంధించిన కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి వేరు వేరుగా కమిటీలు ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమానికి పి.బాలకృష్ణ అధ్యక్షత వహించారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నూతన కమిటీ ఎన్నిక

ఎపిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులుగా పి .బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా స్వామి, ఎన్.కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కె. సుధాకర్, సహాయ కార్యదర్శులుగా సిహెచ్.వి.భువనేశ్వర్, నారాయణ, కె.బ్రహ్మానాయుడు, కోశాధికారిగా బాలు ఎంపికైనట్లు ప్రకటించారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఏపిబిజెఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా యూనిట్ నాయకులు బ్రహ్మ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పలుచోట్ల ఎస్మా జిఒపత్రాలు దగ్ధం


జిఒ పత్రాలు చూపుతున్న అంగన్‌వాడీ వర్కర్లు

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ మండలంలోని వెల్లంటి గ్రామ సచివాలయం ఎదుట ఆదివారం అంగన్‌వాడీలు ఎస్మా జిఒనెంబర్2 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 27రోజులుగా సమ్మె చేస్తుంటే పట్టించుకోని ముఖ్యమంత్రి ఎస్మాను ప్రయోగించడం దారుణమన్నారు. తామేమీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీనే అమలు చేయాలని కోరుతున్నామన్నారు. హామీలు అమలయ్యే వరకూ తాము నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. అంగన్‌వాడీలేమీ పర్మినెంట్ ఉద్యోగులు కాదని వారికి ఎస్మా చట్టం వర్తించని తెలియజేశారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీల సమ్మెను విచ్ఛిన్న చేయాలనే ఆలోచనను విరమించుకొని, తమన్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సౌత్‌మోపూరు సెక్టార్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీదేవి, పాదర్తి.నాగభూషణమ్మ, లీడర్లు ఎస్.పద్మ, పి.భవాని, పి.పద్మ, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్స్ నెరవేరేవరకూ ఆందోళన విరమించేది లేదని సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున అన్నారు. ఆదివారం అంగన్‌వాడీలపై ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని నిరసిస్తూ స్థానిక బెజవాడ గోపాల్ రెడ్డి పార్కు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు జిఒ నెంబర్ 2 కాపీలను దగ్ధం చేసి తమ నిరసన తెలియజేశారు. అంగన్‌వాడీలు ప్రభుత్వ పర్మినెంట్ ఉద్యోగులు కాదని వీళ్లకు ఎస్మా చట్టం వర్తించదన్నారు. గతంలో ఎస్మా చట్టాన్ని ఉపయోగించిన ప్రభుత్వాలు ప్రజల కోపాగ్నికి, వ్యతిరేకతకు గురై అధికారాన్ని, పదవిని కోల్పోయారని తెలియజేశారు. అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలకు సిఐటియు ఎప్పుడు మద్దతిస్తుందని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షురాలు ఎల్‌వి శేషమ్మ మాట్లాడుతూ ప్రభుత్వానికి తమన్యాయమైన కోరికలను నెరవేర్చాలన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా రకరకాల పద్ధతిలో మొర పెట్టుకుంటున్నామని, అయినా ఈ ప్రభుత్వం చీమకుట్టినట్టుగా లేకుండా ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు కవిత, సుమ, సిఐటియు నాయకులు షేక్ జానిభాషా పాల్గొన్నారు.


కావలిలో...

ప్రజాశక్తి-కావలి రూరల్ : అంగన్‌వాడీల సమ్మెను అణచివేయాలని నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా తీసుకొచ్చిన ఎస్మా జిఒ నెంబర్ రెండు కాపీలను ఆదివారం అంగన్‌వాడీలు దగ్ధం చేశారు. డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె ఆదివారం 27వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా 27రోజులగా నిరవధిక సమ్మె చేస్తుంటే పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించకుండా ముఖ్యమంత్రి చెప్పిన హామీలను అమలు చేయకుండా తమపై రకరకాల నిర్బంధాలను ఉపయోగించడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చెప్పిందే అడుగుతున్నామని, ఆయన చెప్పిన హామీలను అమలు చేయాలని కోరుతున్నామని తెలియజేశారు. హామీలు అమలు చేయకపోగా ఈ నిర్బంధాలు ఏమిటని, తాము ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తమ మీదే నిర్బంధాలు ప్రయోగించడం అన్యాయమన్నారు. తక్కువ జీతాలు ఇచ్చి ఎక్కువ పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. ప్రభుత్వానికి ఇది తగదని ఎన్నో పోరాటాలు చేసిన సందర్భాలు అంగన్‌వాడీ యూనియన్లకు ఉన్నదని సిఐటియు అండతో ఎన్నో కోర్కెలను సాధించుకున్నామని ఇలాంటి నిర్బంధాలు ఎన్ని ఉపయోగించిన అంత కచ్చిగా పోరాడుతామని సాధించుకుంటామని తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్లు పరిష్కరించాలని అప్పటివరకు పోరాడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కె.రఘురావమ్మ, విజయలత, కళావతి, రజిత, బిందు, జయంతి, పద్మ కుమారి, సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, నరహరి తదితరులున్నారు.

అంగన్‌వాడీలకు యుటిఎఫ్ మద్దతు

ప్రజాశక్తి-కావలి రూరల్ : అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని 27రోజుల నుండి సిఐటియు ఆధ్వర్యంలో కావలి ఆర్‌డిఒ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీల సమ్మెకు యుటిఎఫ్ తరఫున మద్దతు తెలియజేస్తున్నామని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.చలపతి శర్మ, ఎస్‌కె గౌస్ బాషా, రాష్ట్ర నాయకులు బి శ్రీదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీల పోరాటం చాలా గొప్పదని, ఇన్ని రోజులుగా పోరాటం కొనసాగించడం, రాబోవు పోరాటాలకు దిక్సూచి అని, ఐక్యంగా 27రోజులుగా పోరాటం కొనసాగించడం అభినందించదగిన విషయమని తెలియజేశారు. అంగన్‌వాడీల పోరాటాలు స్ఫూర్తినిస్తాయని ప్రభుత్వ ఉద్యోగులకు, కార్మికులకు న్యాయం చేసే దశలో కనపడటం లేదన్నారు. ముఖ్యమంత్రి చెప్పిందే వేదమని ఇతరుల సమస్యలను వారి గోడు పట్టించుకోవడం లేదన్నారు. అంగన్‌వాడీల డిమాండ్లు న్యాయమైనవని వాటిని ఎప్పుడో పరిష్కరించాల్సిందని, ప్రభుత్వం ఇప్పటివరకు పరిష్కరించకపోవడం పోరాటాలకు బలం ఇస్తుందన్నారు. ఎస్మా జిఒ తీసుకొచ్చి పోరాటాన్ని భగ్నం చేయాలని ప్రభుత్వం చూస్తుందని ఇది చాలా అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్మా జిఒ2ను రద్దు చేసి అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలిపారు. అంగన్‌వాడీలు చేసే పోరాటానికి తమ పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పి.మాధవరావు, రవిచంద్ర, హనుమంతరావు, తిరుపతి స్వామి, టి.సుధాకర్, ఎం.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

జెవివి చెకుముకి పోటీలు

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం జిల్లా చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ బెజవాడ. రవికుమార్ జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ ప్రశ్నాపత్రాలను, టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ క్యాలెండర్స్‌ను కూడా ఆవిష్కరణ చేశారు. గత డిసెంబర్ 21, 2023 మండల/పట్టణ స్థాయిలో జరిగిన పోటీ పరీక్షల్లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయిలో చెకుముకి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా నుండి 37 టీములు అనగా 111మంది విద్యార్థులు పాల్గొన్నారు. రెండు టీములు రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ అయిన విజేతలకు దాతలు పసుపులేటి.సుధాకర్, వారి భార్య పసుపులేటి.సుగుణమ్మలు మెమొంటోలు ప్రదానం చేశారు. కార్యక్రమం నిర్వాణకు భారీ విరాళం అందించిన పసుపులేటి సుధాకర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ - పసుపులేటి.సుగుణమ్మ దంపతులకు జిల్లా జన విజ్ఞాన వేదిక తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా జెవివి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉదయ భాస్కర్, కృష్ణారెడ్డి, ముఖ్య అతిథి డాక్టర్ కె.సుబ్బారావు, కావలి పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట.వెంకటేశ్వర్లు, గాదిరెడ్డి.హరినాథ్, గౌరవా ధ్యక్షులు డాక్టర బెజవాడ రవికుమార్, కోశాధికారి టి.సుబ్బారామశర్మ, షేక్.ఖాదర్ బాషా, జి.కళ్యాణి, ఎస్.రమణయ్య, స్వర్ణలత, గాదిరెడ్డి మురళి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిపై పందులు దాడి

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ హోరేబు ప్రార్థనా మందిరం పక్కన ఉన్న దారిలో వస్తున్న వృద్ధురాలు అమీనా వస్తుండగా ఒక్కసారిగా పందుల గుంపు ఆమెపై దాడి చేయడంతో తీవ్రగాయాలయ్యాయి. అటుగా వస్తున్న తోట ప్రసాద్, లాయర్ సునీల్, శ్రీను స్థానిక యువకులు వాటిని తరిమే ప్రయత్నం చేసినా అవి వారిపై కూడా ఎదురు తిరిగాయని, ఆమె చేతికి తీవ్రమైన మేజర్ గాయాలవడంతో వారి కుటుంబ సభ్యులు ఆమెను మెరుగైన చికిత్స కోసం ప్రయివేటు హాస్పిటల్ తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. బోగోలు మండలంలో మొత్తం 16 పంచాయతీలుండగా వాటిలో మేజర్ పంచాయతీలు విశ్వనాథరావుపేట, బోగోలు పంచాయతీలలో పందుల బెడద ఎక్కువగా ఉందని, పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వీటిపై చర్యలు తీసుకోలేదని, ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఇటువంటి చర్యలు జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పోలేరమ్మకు పొంగళ్లు



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గ్రామ నాయకుడు గంగవరపు పుల్లయ్య నాయుడు ఆధ్వర్యంలో పోలేరమ్మ పొంగళ్లు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వేకువజాము నుంచి మహిళలు పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, పొంగళ్లు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కాయ కర్పూరంతో అమ్మవారిని పూజించారు. గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

పించన్లు పంపిణీ

ప్రజాశక్తి-కోవూరు : ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ.3వేలు పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని డిఎల్‌డిఎ డైరెక్టర్ దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. పడుగుపాడు 3వ సచివాలయ పరిధిలో ఆదివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రజల ముంగిటికే 33 పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో కోవూరు ఎంఎల్‌ఎగా ప్రసన్నకుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అహ్మద్ బాషా, జలజీవన్ మిషన్ డైరెక్టర్ రాధాకృష్ణ, రాధయ్య, తదితరులు ఉన్నారు.

విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని బిసి బాలికల వసతి గృహ సముదాయంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ వసతి గృహంలోని విద్యార్థినులకు ఆదివారం క్రాంతి సంక్రాంతిలో భాగంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థినులు పోటీలు పడి చూడచక్కని రంగవల్లులు తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమాధికారిణి నాగభూషణమ్మ మాట్లాడుతూ జిల్లా బిసి వెల్ఫేర్ ఆదేశాల మేరకు విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను నవబరిచారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. ప్రథమ బహుమతిని బాలచంద్రిక, సింధు, కైవసం వేసుకోగా, రెండవ బహుమతిని పి.పోలమ్మ, భవానిలు, మూడవ బహుమతిని కీర్తన, నాల్గవ బహుమతిని డివెన, సాయియశ్వంతి కైవసం చేసుకున్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : అటు ప్రభుత్వం, ఇటు స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సామాజిక కార్యకర్త ఐ.సాయి ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. తద్వారా ప్రజాస్వామ్య దేశంలో మెరుగైన సమాజం ఏర్పడుతుందన్నారు. ఓటరు శాతం పెరిగి అభివృద్ధి సంక్షేమ పథకాలు పేద బడుగు వర్గాల ప్రజలు చైతన్యవంతులై దేశంలో నానాటికి పెరిగిపోతున్న అవినీతిని అరికట్టేందుకు పటిష్టంగా పని చేసి సమాజంలో ప్రజలకు అభివృద్ధిని అందించి పురోగతి సాధించాలని సామాజిక కార్యకర్త ఐ.సాయి ప్రసాద్ తెలిపారు. సమాజంలో అవినీతి అనే ఒక వ్యాధి వల్ల అభివృద్ధి కుంటుబడి వ్యవస్థలు కూడా దిగజారి సమస్యలు వస్తున్నాయన్నారు. కావున అవినీతిని అరికట్టేందుకు హక్కులు బాధ్యతలు ఎల్లవేళల గుర్తుకు వస్తాయని తెలిపారు.

నారాయణను కలిసిన జనసేన నాయకులు



ప్రజాశక్తి-కావలి : జనసేన నేషనల్ మీడియా ఇన్‌ఛార్జి వేములపాటి అజయ్ సూచనల మేరకు ఆదివారం నెల్లూరులో నిర్వహించిన జనసేన ర్యాలీలో కావలి, జనసేన నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆ తర్వాత మాజీమంత్రి పొంగూరు నారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో కె.ఎస్.ఎస్. జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిదెల నరసింహ, జనసేన కావలి టౌన్ ప్రెసిడెంట్ పొట్ల.సాయి, వైస్ ప్రెసిడెంట్ గడ్డె.నాగార్జున, ప్రధాన కార్యదర్శి తోట.శరత్, జనసేన నాయకులు పోలిశెట్టి ప్రసాద్, అజయ్ పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట : ఐ వి కె శివకుమార్, శరణ్య కుమారుడు ఐ వి కె సాయి జన్మదినం సందర్భంగా ఆదివారం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధార్ కేంద్రంలోని అనాథలు, వ్యాధిగ్రస్తులకు అన్నం ప్యాకెట్లు, పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ సాయి జన్మదిన వేడుకలను అనాథలతో ఆదరణ కేంద్రంలో పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, వారికి మన వంతు చిన్న సహాయాన్ని చేయాలని తెలిపారు. అనాథల కోసం అహర్నిశ కోసం ఆదరణ కేంద్రం నడుపుతున్న డాక్టర్ కట్టెబల్లి సింహాద్రి, కట్టెపల్లి భవాని ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇత్తడి ఏసుపాదం, శివమిత్ర బృందం, ఆదరణ కేంద్రంలోని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంధి కుటుంబానికి కొమ్మి పరామర్శ



ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు, ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎంఎల్‌ఎ కొమ్మి లక్ష్మీనాయుడు ఆదివారం కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, శ్రీకాంత్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రంధి యానాదిశెట్టితో వారికి ఉన్న అవినాభావ సంబంధాన్ని నెమరువేసుకున్నారు. వీరితోపాటు టిడిపి ముఖ్య నాయకులు మాలేపాటి భాను, బొట్లగుంట శ్రీహరి నాయుడు, స్వర్ణ మహేష్, ఎక్కల రమేష్ తదితరులున్నారు.

వేణుగోపాలయ్య చిత్రపటం ఆవిష్కరణ



ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు మూలాపేట శ్రీ అన్నదేవుల గోవిందరెడ్డి సరస్వతీ సమాజ భవనంలో సాహితీవేత్త గురువుపుర్వులు సరస్వతీపుత్ర బిరుదాంకితులు మోపూరు వేణుగోపాలయ్య చిత్రపటాన్ని ఆదివారం పద్య కళా పరిషత్ అధ్యక్షులు మెట్టు రామచంద్ర ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేణుగోపాలయ్య సాహితీ పరులని భారత రామాయణ భాగవతాలను అవపోసన పట్టిన వ్యక్తిని తెలిపారు. ఆధ్యాత్మిక ప్రవచనాలను అత్యంత అద్భుతంగా అందరికీ అర్థమయ్యే విధంగా విశ్లేషించి చెప్పే వారిని ఈ సరస్వతి సమాజంలో 25సంవత్సరాల పాటు రామాయణ, భారత భాగవతాలను ప్రతినిత్యం చెబుతూ అందరిని ఆకట్టుకున్నారని ఆయన వద్ద తెలుగు మంది శిక్షణ పొంది ఉన్నతస్థానంలో ఉన్నారని పదవులు అధిరోహించారని తెలిపారు. డాక్టర్ గిరిజాలక్ష్మి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో సాహితీవేత్తలు అందరికీ వేణుగోపాలయ్య తెలుసని తెలుగు భాషాభిమానులు సంస్కృత జ్యోతిష్య శాస్త్రంలో మంచి పట్టు కలిగిన వారన్నారు. వారి ఆధ్యాత్మిక ప్రవచనాలను విని ఎందరో తన్మయత్వం చెందే వారన్నారు. డాక్టర్ సోరం శ్రీనివాసులు మాట్లాడుతూ వేణుగోపాలయ్య సాహిత్యంలోని అన్ని గ్రంథాలపై పట్టు సాధించారని ఆయన నేర్చుకున్న తెలుగు సంస్కృత భాషలను వేలాది మందికి పంచిపెట్టిన ధన్యజీవన్నారు. మహాకవి కాళిదాసు అభిజ్ఞాన శకుంతలం గూర్చి అత్యంత చక్కగా విశ్లేషించేవారన్నారు. కవి రచయిత లెక్చరర్ శ్రీ పద్మనాభం, కొండ వెంకటస్వామి రెడ్డిలు వేణుగోపాలయ్యను గురించి విశదీకరించారు. అధ్యక్షత వహించిన శ్రీ సరస్వతీ సమాజం అధ్యక్షులు ముత్యాల పెంచలయ్య మాట్లాడుతూ వేణుగోపాలయ్య చిత్రపట ఆవిష్కరణ సందర్భంగా 10 స్కూళ్ల చెందిన 100 స్కూళ్ల 7, 8, 9 తరగతికి చెందిన విద్యార్థులకు పద్య కంఠస్థ పోటీలు నిర్వహించారు. విజేతలైన 12మంది విద్యార్థులకు మెమెంటోలు సర్టిఫికెట్ నగదు బహుమతులను అందజేశారు. సమావేశంలో పద్య కళాపరిషత్ అధ్యక్షులు మెట్టు రామచంద్ర ప్రసాద్, ప్రముఖ సాహితీవేత్త రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ గిరిజాలక్ష్మి, వేణుగోపాలయ్య బిడ్డ టిటిడి పండిత ప్రచార పరిషత్ ముఖ్యులు డాక్టర్ సూరం శ్రీనివాసులు సన్మానించారు.

రూ.10వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఉదయగిరి


ఆర్థికసాయం చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

మండలంలోని జి.చెరువుపల్లి అనంతరాజు రామరాజుకు మన ఫౌండేషన్ రూ.10వేల ఆర్థిక సాయాన్ని ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ఆదివారం మండల పరిధిలోని జి.చెరువు పల్లి గ్రామానికి చెందిన అనంతరాజు రామరాజు అనారోగ్యంతో బాధపడడం మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఆయన తక్షణ రూ.10వేల ఆర్థికసాయం వారికి అందజేసి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. చెరువుపల్లి మాజీ సర్పంచ్ కప్పా శ్రీనివాసరాజు, బి.చిరంజీవులు, జె.వెంకటసుబ్బయ్య, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు బి.ప్రవీణ్, తదితరులున్నారు.

విద్యుత్ షాక్‌తో కౌలురైతు మృతి

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం తాళ్లూరు రోడ్డు నాగప్ప ఆలయం పక్కన పొలంలో పనిచేస్తున్న కౌలురైతు కృష్ణమోహన్ (45) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కావలి ఏరియా హాస్పిటల్‌కు తరలించినట్లు స్థానికులు తెలిపారు. సుమారు 20 ఎకారాలను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలున్నారు.

మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసనలు



పొర్లుదండాలతో కార్మికుల నిరసన

ప్రజాశక్తి-కావలి రూరల్ : తమ సమస్యలను పరిష్కరించాలని పొర్లుదండాలు పెడుతూ మున్సిపల్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారి ఆందోళనపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు. కార్మికుల సమస్యలు ఎప్పుడో పరిష్కరించి ఉండాల్సిన ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలుగా కాలయాపన చేసినందునే సమ్మె చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. డిమాండ్ల పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు తురక సీనయ్య, బిడదల మహేష్, బాబు, పోలయ్య, మహిళా నాయకులు చిన్నమ్మ, జ్యోతి, నారాయణ మ్మ, సునీత, వెంకమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల భిక్షాటన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్ కోసం మున్సిపల్ కార్మికుల నిర్వర్తిక సమ్మె కొనసాగిస్తున్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయం నుండి మున్సిపల్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు మున్సిపల్ కార్మికులు భిక్షాటన చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ముందు అసెంబ్లీలోనూ, పాదయాత్రలోనూ మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులందరినీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6నెలల్లో పర్మి నెంటు చేస్తానని, సమానపనికి సమానవేతనం చెల్లిస్తామని ఆ రోజు మాట ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ వారి సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదన్నారు. కార్మికులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు గౌరవాధ్యక్షులు కొప్పోలు డేవిడ్ రాజు, మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు నాగేంద్ర, రిజ్వాన్, గురవయ్య, రూబిన్, చిన్న బాబు, తదితరులున్నారు.



మళ్లీ జగనన్ననే గెలిపించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలు మరలా కావాలంటే రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో జగనన్న పెన్షన్ల పెంపు సంబరాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ల పెంపు సంబరాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కుల, మత, రాజకీయాల పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన రంజక పరిపాలన కన్నా ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన మిన్నగా ఉందని కొనియాడారు. మండలంలో 30వేల పైగా ఓట్లు ఉన్నప్పటికీ 5వేల22 మందికి వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి ఆరుగురిలో ఒకరికి మండలంలో పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రూ.3వేల పెన్షన్ పెంచి అవ్వ తాతల కళ్లల్లో ఆనందాన్ని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. పెన్షన్ పొందే ప్రతి ఒక్కరు మనోధైర్యంతో పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. అలాగే జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పనిచేసి వైసిపి బలపరిచిన అభ్యర్థులు రాష్ట్రంలోని అత్యధిక మెజార్టీతో బలపరిచిన అభ్యర్థులు రాష్ట్రంలోని అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని గెలిపించాలని కోరారు. పార్లమెంటు సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సభ్యునిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలన్నారు. అనంతరం వైఎస్‌ఆర్ టీచర్ ఫెడరేషన్ డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఈశ్వరమ్మ, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, జెడ్‌పి కోఆప్షన్ మెంబర్ షేక్ గాజుల తాజుద్దీన్, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాల్సి ఎస్దాని, స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ గౌస్‌మొహిద్దీన్, సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు అశోక్, ఎపి ఎంఆర్‌పిఎస్ నాయకులు నల్లిపోగు ప్రసాద్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



పింఛన్‌ను అందజేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

సాగునీరు పంపిణీకి మేకపాటి కృషి

ప్రజాశక్తి-జలదంకి



జలదంకి మండలం రైతాంగానికి సోమశిల జలాలు ఇచ్చేందుకు అధికారులు ఎన్నో ఆంక్షలు విధించినా ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కృషి మరువలేనిదని రైతులు కొనియాడారు. జలదంకి మండలం రైతాంగానికి సాగునీరు ఇప్పించాలని ఆయన దగ్గరకు తీసుకెళ్లడంతో సిఎం ఒకేఒక్క మాటతో సోమశిల జలాలు విడుదల కావడమే కాక చిన్నక్రాక రిజర్వాయర్ దగ్గరలోకి ఆదివారం మధ్యాహ్నానికి సోమశిల జలాలు చేరాయి. దాంతో జలదంకి మండలం రైతాంగం కళ్లలో ఆనందం నెలకొంది. తమకోసం శ్రమించిన మేకపాటి రాజగోపాల్ రెడ్డితోనే తామంతా ఉంటామని ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం జలదంకి మండల రైతాంగంతో కలిసి కావలి కాలువ ద్వారా వస్తున్న సోమశిల జలాలను ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పరిశీలించారు. ఆయనవెంట మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కమదన్ మోహన్ రెడ్డి, సురే వెంకట శేషారెడ్డి, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి, జిల్లా రైతువిభాగ జనరల్ సెక్రటరీ రావి ప్రసాద్‌నాయుడు, జిల్లా ఎస్‌సిసెల్ జనరల్ సెక్రటరీ దామెర్ల దేవదాసు, వైసిపి నాయకులు గుమ్మిడి రమేష్, మండలంలోని వైసిపి నాయకులు, రైతన్నలు పాల్గొన్నారు.

తగ్గుముఖం పట్టిన నేరాలు..

- ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

గతేడాదితో పోల్చుకుంటే ఈ యేడాది జిల్లాలో నేరాలు తగ్గుముఖం పట్టాయని ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈ ఏడాది చోరీ కేసుల్లో ఎంత మేరకు పోలీసులు రికవరీ సాధించారు. డెకాయిట్ కేసులు ఎంత శాతం తగ్గాయో ఆయన మాటల్లోనే ...



ముఖాముఖి

ప్రశ్న. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా ఎన్ని కేసులు నమోదయ్యాయి. చోరీ కేసుల్లో ఎంత శాతం రికవరీ చేశారు. ఎంత మందిపై రౌడీషీట్లు ఓపెన్ చేశారు. పిడి యాక్టు కేసులు ఎంత మందిపై నమోదు అయ్యాయి..?

జవాబు . ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 8022 కేసులు నమోదయ్యాయి. దాదాపుగా కేసులన్నింటికీ పరిష్కారం చూపాం. గత సంవత్సరంతో నమోదైన డెకాయిట్ కేసులతో పోల్చుకుంటే ఈ ఏడాది దాదాపుగా 57శాతం తగ్గుముఖం పట్టాయి. మహిళలను వేధింపులకు గురిచేస్తున్న కేసులు 12 శాతం, అవమానపరిచే నేరాలు 20శాతం, అత్యాచారం కేసులు గణణీయంగా తగ్గుముఖం పట్టాయి. ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్న 10మందిపై పిడియాక్టు కేసులు నమోదు చేశాం. 307 మందిపై రౌడీషీట్‌ను ఓపెన్ చేశాం. 212మంది అనుమానితులగా పరిగణిస్తూ కేసులు నమోదు చేశాం. 1047 కేసులు కోర్టులో విచారణ పూర్తి చేయడంలో పోలీసులు కీలక భూమికను పోషించాం. అదేవిధంగా 2137 కేసులకు సంబంధించిన నిందితులకు కోర్టుశిక్ష విధించే విధంగా ఛార్జిషీటు నమోదు చేయడంతోపాటు సాక్షులను కోర్టుకు హాజరు పరిచాం. గంజాయి అక్రమరవాణాకు సంబంధించి 43కేసులు నమోదు చేసి 239మందిని నిందితులను అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరిచాం. వీరి నుంచి రూ.1,20,60,000 విలువ చేసే 603.04 కేజీల గంజాయిని సీజ్ చేశాం. 560 గ్రాముల యాంపితమిన్ అను మాదక ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నాం.

ప్రశ్న. ఈ ఏడాది పోలీసు స్పందనకు ఎన్ని వినతిపత్రాలు స్వీకరించారు. బాధితుల నుంచి పోలీసులు స్పందన కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులకు పరిష్కారం లభించిందా..?

జవాబు. ఈ ఏడాది పోలీసు స్పందనలో ఇప్పటి వరకు 3722మంది బాధితులనుంచి ఫిర్యాదులు స్వీకరించాం. బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన సమయంలో వారికి అధికారులు చెప్పిన సమయానికి అత్యధిక ప్రాధాన్యతతో దాదాపుగా 96శాతం పరిష్కారం చూపించాం. జెకెసి ఫిర్యాదులు 1081 స్వీకరించినప్పటికీ వాటన్నింటికీ పరిష్కారం చూపాం. 60 శాతం మంది బాధితులు సంతృప్తి చెందారని భావిస్తున్నాం. ఈ ఏడాది లోక్ అదాలత్‌లో 4,189 కేసులకు, 38,013 పిటి కేసులు అన్ని కలుపుకొని 42,202 కేసులకు పరిష్కారం లభించింది.

ప్రశ్న. ఈ ఏడాది డ్రింక్ అండ్ డ్రై కేసులు ఎన్ని నమోదు చేశారు. ఎంత మందికి శిక్ష ఖరారు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై ఎన్ని కేసులు నమోదు చేశారు..?

జవాబు. ఈ ఏడాది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 11773 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. 14 కేసుల్లో 14మంది జైలు శిక్ష పడింది. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ సమాజంలో అల్లర్లకు ప్రధాన కారణమౌతున్న 16246మందిపై కేసులు నమోదు చేశాం. వారందరినీ కోర్టుకు హాజరు పరచగా జరిమానాలు విధించారు. ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న 63 బెల్టు షాపులపై కేసు నమోదు చేసి 86మందిని అదుపులోకి తీసుకొని 2279 మద్యం సీసాలను సీజ్ చేసి కోర్టుకు అందజేశాం.

ప్రశ్న. మొబైల్ హంట్ యాప్ ద్వారా సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు ఎంత మందికి తిరిగి వారి సెల్‌ఫోన్లు అందజేశారు..?

జవాబు. మొబైల్ హంట్ యాప్ ద్వారా సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు ఐదు విడతల్లో సుమారుగా రూ.4.35 కోట్ల విలువ చేసే 1720 సెల్‌ఫోన్లు అందజేశాం. సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసుకున్న 35మంది బాధితులకు రూ.7లక్షల విలువ చేసే సెల్‌ఫోన్లు అందజేశాం.


జెండావిష్కరణ పనులు చేపడుతున్న నాయకులు

20న సామాజిక బస్సుయాత్ర

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి సారథ్యంలో 20వ తేదీ ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని హనుమాన్ జంక్షన్ వద్ద సామాజిక సాధికారిక బస్సుయాత్ర కార్యక్రమం జరుగుతుందని వైసిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవిష్కరించనున్న 100 అడుగుల వైసిపి జెండా ఏర్పాటుకు సంబంధించిన పనులను ఆదివారం ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కోసం నిర్మాణ పనులకు భూమి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, డాక్టర్ ప్రణీత్, కౌన్సిలర్లు కామాక్షయ్య నాయుడు, శివకోటారెడ్డి, వైసిపి నాయకులు కొప్పోలు చిన్నపరెడ్డి, సయ్యద్ జమీర్, ముజ్జు, తోకల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.